www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 25 జనవరి 2024



రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి : 'గడికోట'

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలో రోగులకు అందుబాటులోకి వచ్చిన వందపడకల ఆస్పత్రిని మున్సిపల్ చైర్మన్ షేక్ ఫయాజ్‌బాషా, ఆస్పత్రి అభివృద్ధి కమిటి సభ్యులు బేపారి మహమ్మద్‌ఖాన్‌లతో కలిసి స్థానిక ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వైద్యం కోసం వచ్చిన రోగులకు సమయానికి వైద్య సేవలు అందుతున్నాయో లేదా అని ఆరా తీశారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. నూతన వైద్యశాలలో పెండింగ్‌లో నున్న పనులను త్వరితగతిన పూర్తిచేయాలని గుత్తెదారులకు సూచించారు. వైద్యం కోసం కావాల్సిన మిగిలిన వైద్య పరికరాలను కుడా రోగులకు అందుబాటులోకి త్వరితగతిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వారి వెంట సూపరింటెండెంట్ డేవిడ్ సుకుమార్ , సీనియర్ వైద్యులు లక్ష్మి ప్రసాద్ ,మహేశ్వరరాజు, ఖదీర్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఐక్యతతో సాధించుకున్న విజయం

ప్రజాశక్తి - లక్కిరెడ్డిపల్లి

అంగన్వాడీలు 42 రోజులపాటు ఐకమత్యంగా సమ్మె కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి ప్రభుత్వం మెడలు వంచి సాధించుకున్న విజయమని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం నాడు అంగన్వా డీల నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా సిపిఎం ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, ఎఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాల శ్రీనివాసులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ అంగన్వాడీలు 42 రోజులపాటు ఐక్యంగా పోరాడి ప్రభుత్వ ఒత్తిళ్లకు బెదరకుండా విజయ వంతంగా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లి విజయం సాధించారన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు సంబరాలు జరుపుకొని అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సుకుమారి, గౌరవ అధ్యక్షురాలు ప్రభావతి, రుక్మిణి. ఇరగమ్మ, చాందమ్మ, సుభాషిణి,



లక్కిరెడ్డిపల్లిలో అంగన్వాడీ విజయోత్సవ సభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

నాగరాణి, రెడ్డెమ్మ, శిరీష. రత్నమ్మ, లక్కిరెడ్డిపల్లి రామాపురం గాలివీడు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు **పుల్లంపేట :** సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు 42 రోజులుగా నిర్వహించిన పోరాటాలకు ఫలితం దక్కిందని సిఐటియు జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ యూనియన్ నాయకులతో జరిగిన చర్చల్లో సానుకూలంగా స్పందించడంతో అంగన్వాడీ కార్మికులు సమ్మె విరమించి విధుల్లో చేరారని తెలియజేశారు. సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం ఎస్మా వంటి చట్టాలను ప్రయోగించినా సమస్యల పరిష్కారం కోసం సమ్మెను విరమించేది లేదని తెలియజేయడం జరిగిందని తెలిపారు. అంగన్వాడీల సమస్యలు విని సానుకూలముగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక అభినం దనలు తెలియజేశారు. సమ్మె విజయవంతం కావడంలో సహకరించిన ప్రజలకు, మీడియాకు, మద్దతిచ్చిన టిడిపి, జనసేన, కాంగ్రెస్ పార్టీల నాయకత్వానికి, ప్రజా సంఘాలకు ప్రత్యేక ధన్యవా దాలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు రమ, వర్కింగ్ ప్రెసిడెంట్ రాధా కోశాధికారి పద్మజ, సిఐటియు మండల గౌరవాధ్యక్షురాలు వనజ కుమారి, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



పుల్లంపేటలో నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమంలో అంగన్వాడీల సంబరాలు

గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం

ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

ప్రజాశక్తి- రాయచోటి

ఆడుదాం ఆంధ్రతో గ్రామీణ క్రీడాకారుల ప్రతిభకు ప్రోత్సాహం కలుగుతోందని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. కబడ్డీ విభాగంలో రాయచోటి,చిన్నమండెం, ఖోఖో విభాగంలో రాయచోటి, లక్కిరెడ్డిపల్లి, వాలీబాల్ విభాగంలో రాయచోటి, సంబేపల్లి గర్ల్స్ , రాయ చోటి, సంబేపల్లి బాయ్స్ జట్లు తలపడ నున్నాయి. ఈ సందర్భంగా కబడ్డీ, వాలీబాల్ పోటీల లో ఎమ్మెల్యే, ఇన్‌ఛార్జికలెక్టరు, అధికారులు కొంతసేపు ఆడి క్రీడాకారులును వారు ఉత్తేజ పరిచారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపిన సిఎం జగన్ క్రీడలలో కూడా రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలపాలన్న మహోన్నత లక్ష్యంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. పారిశ్రామిక రంగంలో ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో రాష్ట్రం నెంబర్ 1 స్థానంలో ఉందని, క్రీడల్లోనూ రాష్ట్రం ముందంజలో ఉండాలన్నదే సిఎం జగన్ ధ్యేయమన్నారు. క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, ప్రతిభావంతులైన క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమ లక్ష్యమన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో పోటీలకు నియోజకవర్గ స్థాయిలో తొలి స్థానంలో నిలిస్తే రూ.35 వేలు, జిల్లాస్థాయిలో ప్రైజ్ మనీ రూ.60 వేలు, రాష్ట్రస్థాయి ప్రైజ్ మనీ రూ.5 లక్షలుగా ఉందని, అదే రెండో ప్రైజ్ విషయానికి వస్తే నియోజక వర్గస్థాయిలో రూ.15 వేలు, జిల్లాస్థాయిలో రూ.30వేలు, రాష్ట్ర స్థాయిలో రూ.3 లక్షలుగా నిర్ణయించారని చెప్పారు. ఇక మూడో ప్రైజ్‌గా నియోజకవర్గ స్థాయిలో రూ.5వేలు, జిల్లాస్థాయిలో రూ.10వేలు, రాష్ట్ర స్థాయిలో రూ.2 లక్షలుగా నిర్ణయిం చారన్నారు. బ్యాండ్మింటన్ డబుల్స్ విభాగంలో మొదటి బహుమతి ప్రైజ్ మనీ నియోజకవర్గ స్థాయిలో రూ.20వేలు, జిల్లాస్థాయిలో రూ.35 వేలు, రాష్ట్ర స్థాయిలో రూ.2 లక్షలుగా నిర్ణయించారని, రెండో ప్రైజ్‌గా నియోజకవర్గస్థాయిలో రూ.10వేలు, జిల్లాస్థాయిలో రూ.20 వేలు, రాష్ట్రస్థాయిలో రూ.లక్షగా మూడో ప్రైజ్ కింద నియోజకవర్గ స్థాయిలో రూ. 5వేలు, జిల్లాస్థాయిలో రూ.10వేలు, రాష్ట్రస్థాయిలో రూ.50వేలుగా నిర్ణయించారన్నారని వివరించారు. జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఆదర్శంగా నిలిచేలా ప్రతి ఒక్కరూ కృషిచే యాలన్నారు. క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు పోటీలలో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, ఆర్‌డిఒ రంగస్వామి, డ్వామా నీడీ మద్దిలేటి, మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్, ఎంపిడిఒ మల్ రెడ్డి, తహశీల్దార్ ప్రేమంత్ కుమార్, స్పోర్ట్స్ అధికారి చంద్రశేఖర్, ఆడుదాం ఆంధ్ర గేమ్స్ నియోజకవర్గ ఇంచార్జి నూకల నరసరాజు, కబడ్డీ కోచ్ షఫీ, డిఎస్‌డిఒ గౌస్ బాష, ఫిజికల్ డైరెక్టర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



గెలుపొందిన బాలికల జట్టును అభినందిస్తున్న ఎమ్మెల్యే, ఇన్‌ఛార్జి కలెక్టర్

ఆసరా కాదు.. టోకరా : 'బత్యాల'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

నోరు తెరిస్తే అక్క చెల్లెమ్మలంటూ కళ్ళబొల్లి కబుర్లు చెప్పే సిఎం జగన్ ఆచరణలో మహిళలను నిట్టనిలువునా మోసం చేశారని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్రాయుడు పేర్కొన్నారు. ఆసరా పథకంతో మహిళలకు టోకరా పెట్టారని విమర్శించారు. బత్యాల భవన్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో ఒక వెలుగు వెలిగిన డ్వాక్రా వ్యవస్థను వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వీర్యం చేశారని అన్నారు. ఆసరా పేరుతో తానేదో పొదుపు సంఘాలను ఉద్ధరి ంచేస్తున్నట్లు మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించడమేనని విమర్శించారు. చంద్రబాబు హయాంలో పొదుపు మహిళలకు సున్నావడ్డీ రూ.5 లక్షల వరకు వర్తింపచేస్తే, తాను అధికారంలోకి వస్తే పది లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చి జగన్ రెడ్డి మాట తప్పి రూ.3 లక్షలకు కుదించి మహిళలను మోసం చేశారని ఆరోపించారు. ఆ మూడు లక్షలకు కూడా సున్నా వడ్డీ కేంద్రమే భరిస్తూ ఉందని వివరించారు. యువతిపై అత్యాచారం చేసి రాజమండ్రిలో దిశా పోలీస్‌స్టేషన్ ఎదుట పడేస్తే ఇంతవరకు బాధ్యులను పట్టుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర నివేదిక ప్రకారం ఐదేళ్లలో రెండు లక్షలకు పైగా నేరాలు జరిగాయని, ఏ కేసులోనూ సరైన చర్యలు లేవని, ఇదేనా మహిళా ఉద్ధరణ అని ప్రశ్నించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు, డిఆర్ఎల్ మణి, ఇడిమడకల కుమార్, లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బత్యాల చంగల్‌రాయుడు

ఓరల్ ప్రెజెంటేషన్‌లో 'మిట్స్' విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

ప్రజాశక్తి-మదనపల్లె

ఫరీదాబాద్, హర్యానాలో జరిగిన 9వ ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌లో మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లె కళాశాల విద్యార్థులు ఓరల్ ప్రెజెంటేషన్ పోటీలలో మొదటి బహుమతితో ప్రతిభ కనపరిచినటు ప్రిన్సిపల్ డాక్టర్ కమాల్‌బాష తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ వారు భారతదేశపు మెగా సైన్స్ ఫెయిర్ ఫరీదాబాద్‌లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీకి చెందిన క్యాంపస్ ఆఫ్ ట్రాన్స్‌లేషనల్ హెల్త్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్స్టిట్యూట్, రీజనల్ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీలో నిర్వహించారని తెలిపారు. ఈ పోటీలలో బిటెక్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (డేటాసైన్స్) విభాగంలో మూడవ సంవత్సరం చదువుతున్న ఎం.సందీప్, పి.యాసిన్ ఖాన్, త్రిశాంక్‌లు అటానమస్ ఫ్లైయింగ్ కాప్టర్ ఫర్ పబ్లిక్ సేఫ్టీ అనే అంశం పై ఇచ్చిన ప్రెసెంటేషన్‌గాను ప్రథమ బహుమతి లభించిందని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ నిపుణుల సెమినార్‌లు, స్పీకర్‌లతో పరస్పర చర్యలు, ప్రదర్శనలు, పోటీలు, వర్క్‌షాప్‌లు, జ్ఞాన భాగస్వామ్య కార్యకలాపాలు, సాంకేతిక ప్రదర్శనలు జరిగాయని అన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, వైస్ , విభాగాధిపతి డాక్టర్ కుసుమ, మెంటార్ దుర్గా చరణ్, అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందనలు తెలిపారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతువన్న ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

మాతృ, శిశు మరణాలను నియంత్రించాలి

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో మాతృ, శిశు మరణాలు జరగకుండా నియంత్రించేందుకు అవసరమైన పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మాతృ, శిశు మరణాల నివారణపై వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మాతృ మరణాలు, శిశు మరణాలు జరగకుండా సంబంధిత అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. పిహెచ్‌సిల పరిధిలో హైరిస్క్ ప్రెగ్నెన్సీ ఉన్న వారిని గుర్తించడం లేదని, అలాంటి వారిని గుర్తించాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎఎన్ఎం, ఆశావర్కర్లు, మెడికల్ అధికారులు సమన్వయం చేసుకుని పని చేయాలన్నారు. సిహెచ్‌సి, పిహెచ్‌ఇలతో సమావేశం నిర్వహించినప్పుడు ఎఎన్ఎంలకు, ఆశా వర్కర్లకు మాతృ, శిశు మరణాలపై అవగాహన కల్పించాలన్నారు. ఇకనుంచి హైరిస్క్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని చెప్పారు. ప్రయివేట్ ఆస్పత్రుల యాజమాన్యాలతో సమావేశాలు నిర్వహించుకుని మరణాలు సంభవించకుండా ఉండేటట్లు వారికి తెలియజేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వస్తున్న హైరిస్క్ గర్భిణులను పరీక్షించి వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి రాజ్ కమల్, డిఎంహెచ్‌ఒ డాక్టర్ కొండయ్య, డాక్టర్లు, ఆశావర్కర్లు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించాలి

ప్రజాశక్తి - రాయచోటి

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విశ్వబ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించేలా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్ర బాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లాలని రీజనల్ కో-ఆర్డినేటర్ బీద రవిచంద్ర యాదవ్‌ను కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణులు సంఘం ప్రధాన కార్యదర్శి, పొలిటికల్ సమన్వయ కమిటీ సభ్యులు దువ్వూరు నరసింహాచారి, నెల్లూరులోని వారి నివాసంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర మాజీ అధ్యక్షులు నాగేశ్వరరావు, విశ్వబ్రాహ్మణులు సంఘం నాయకులు విశ్వం ఆచారి, బొల్లాపల్లి సిద్దు, నరసింహచారి బీర రవిచంద్రయాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిసి కులాలను అన్ని రంగాలతో పాటు రాజకీయ రంగాలలో రాణించేందుకు ప్రోత్సాహించాలని తెలిపారు.



బీద రవిచంద్ర యాదవ్‌ను సన్మానిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

గణతంత్ర వేడుకల ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి రాయిచోటి

భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో అన్ని ఏర్పాట్లు పక్కాగా త్వరగా పూర్తి చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం రాయచోటిలోని పోలీస్ పరేడ్ మైదానంలో భారత గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను జిల్లా అడిషనల్ ఎస్‌పి రాజ్ కమల్‌తో కలిసి పరిశీలించారు.భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పెరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించుటకు, మైదానాన్ని, డయాస్‌ను పోలీస్, రెవెన్యూ అధికారులు చక్కని అలంకరణతో సిద్ధం చేయాలన్నారు. వేడుకల సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజలకు సీటింగ్ అరెంజ్ మెంట్లు ప్రోటోకాల్ ప్రకారం చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. మేరకు మైదానంలో ఏర్పాట్లను ఆయన పరిశీలించి తగిన ఆదేశాలు జారీ చేశారు. శాఖల ప్రగతిని చూపే శకటాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రౌండ్ అంతా పరిశుభ్రంగా సిద్ధం చేయాలన్నారు. ప్రజలందరూ వేడుకలను వీక్షించే విధంగా అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయించాలన్నారు. కార్యక్రమంలో రాయచోటి ఆర్‌డిఒ రంగస్వామి, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



అధికారులకు సూచనలిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

మహిళా సాధికారత పోస్టర్లు ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అతికారి దినేష్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ బుధవారం పట్టణ పరిధిలోని తన కార్యాలయంలో జనసేన పార్టీ మహిళా సాధికారత పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ మహిళా సాధికారితే లక్ష్యంగా ప్రతి ఆడపడుచుకు అండగా ఉంటుందని తెలిపారు. భ్రూణహత్యలు నిషేధించి బాలిక విద్యను ప్రోత్సహించాలని, స్త్రీ చదువుకుంటే కుటుంబానికి వెలుగునిస్తుందని తెలిపారు. భావితరాల భవిష్యత్తు యువతి, యువకుల చేతుల్లో ఉందని.. చిన్నతనం నుంచే మహిళల పట్ల గౌరవ మర్యాదలు కలిగేటట్లు తల్లిదండ్రులు పిల్లల్ని పెంచాలని సూచించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్ అన్నం పెట్టే రైతన్నను, మహిళామూర్తులను దైవ సమానులుగా చూడాలని అనేక వేదికలుగా పలుమార్లు ప్రస్తావించడం మహిళల పట్ల ఆయనకున్న గౌరవాన్ని సూచిస్తుందని అన్నారు. జనసేనాని బాటలోనే జనసైనికులు కూడా నడుచుకుంటూ మహిళలు, వృద్ధులు, పేదల పట్ల కరుణా భావంతో మెలగాలని సూచించారు. జనసేన, టిడిపి కూటమి అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సుప్రయాణంతో పాటు వారి సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రణాళికబద్ధంగా ముందుకు వెళతామని అన్నారు. కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి అభిమాన సంఘం నాయకులు రంజిత్‌కుమార్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కెఒఆర్‌ఎంతో 'టెక్ వేద టెక్నాలజీస్' అవగాహన ఒప్పందం

ప్రజాశక్తి - కడప అర్బన్

కెఒఆర్ ఎం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ వారు టెక్ వేద టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్ తో అవగాహన ఒప్పందం చేసుకున్నట్లు కరస్పాండెంట్ లిఖితారెడ్డి తెలిపారు. బుధవారం ఒప్పంద పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుతున్న వివిధ విభాగాలకు చెందిన డిప్లమా, ఇంజినీరింగ్, ఎంబిఎ, ఎంటెక్ విద్యార్థిని విద్యార్థులకు టెక్ వేద టెక్నాలజీస్ ప్రయవేట్ లిమిటెడ్ వారు ప్రస్తుత ఇండస్ట్రీస్ అనుగుణంగా నాలెడ్జ్ ఎక్స్ఛేంజ్, ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్ట్స్, వివిధ అకాడమిక్ అవసరాలను అందజేసిందని చెప్పారు. ఇటువంటి అవగాహన ఒప్పందాలు విద్యార్థులకు ఇండస్ట్రీ అవసరాలను తెలుసుకోవడానికి, ఇండస్ట్రీకి తగ్గట్టుగా తమను తాము తయారు కావడానికి దోహదపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో టెక్ వేద టెక్నాలజీస్ ప్రవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సునీల్, కళాశాల ప్రిన్సిపల్ జి. లావణ్య, విభాగ అధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



ఒప్పంద పత్రాలు అందుకుంటున్న లిఖితారెడ్డిలం



సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పీలేరు

ప్రజల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం పీలేరులో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బండ్లవంకలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ, లబ్ధిదారులు పొందిన సాయాన్ని వాలంటీర్ ద్వారా చదివి వినిపించారు. ప్రజల సమస్యలను స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను 100 శాతం పూర్తి చేశారని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పరిశ్రమిస్తున్నారని అన్నారు. ప్రధానంగా విద్య, వైద్య, వ్యవసాయ రంగాల అభివృద్ధికి విశేష కృషి అందిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు మహిత ఆనంద్, షాకీర్, నాగభూషణం, కిరణ్, నరసింహారెడ్డి, ఉదయ్ మండల స్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

దొంగ ఓట్లపై ఆర్‌డిఒకు ఫిర్యాదు

ప్రజాశక్తి-మదనపల్లి

ఓటరు లిస్టులలో ఒకే డోర్ నెంబర్‌లో ఎక్కువగా ఉన్న ఓట్లను పరిశీలించాలని మదనపల్లి ఆర్‌డిఒ ఎం.ఎస్. మురళీకి జనసేన పార్టీ రాయలసీమ కో - కన్వీనర్ కంగారు రాందాస్ చౌదరి ఆధ్వర్యంలో బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాంగాస్ మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గంలో పోలింగ్ బూత్‌ల ప్రకారం ఓటర్ల జాబితా సర్వేచేసినపుడు ఓటరు జాబితాలో ఒకే బూత్‌లో ఒకే డోర్ నెంబం తో సుమారుగా 30, 40, 70 ఓట్లు ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. రాజకీయ పార్టీలు రెవె న్యూ అధికారులపైన, బిఎల్‌ఒలపైనా ఒత్తిడి తేవడంతోనే ఓట్లను తొలగించలేకపోతున్నారని అన్నారు. కొత్త ఓటరు లిస్ట్ వచ్చిన వెంటనే మరో ఒక్కసారి క్రాస్ చెక్ చేసుకొని ఎలక్షన్ అధికారులు దొంగ ఓట్లను తొలగించకపోతే రాష్ట్ర ఎలక్షన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే వరకు జనసేన, టిడిపి సంయుక్తంగా ఎత్తున న్యాయ పోరాటం చేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, రూరల్ అధ్యక్షులు గ్రానైట్ బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి కావలి రెడ్డెమ్మ, సరోజ, తోట కళ్యాణ్, గిరి, రూరల్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర, లవన్న,రూరల్ ప్రధాన కార్యదర్శి జంగాల గౌతం, ఐటీ విభాగ నాయకులు కల్లూరు లక్ష్మి నారాయణ, రామసముద్రం మండలం ఉపాధ్యక్షులు గడ్డం లక్ష్మిపతి,పట్టణ ఉపాధ్యక్షులు కుమార్,రూరల్ ప్రధాన కార్యదర్శి ఆది నారాయణ, పవన్ శంకర,జనార్ధన్,నరేష్, నరేంద్ర,అయాజ్, జాఫర్ పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందిస్తున్న కొరముట్ల శ్రీనివాసులు

బాధితుడికి అండగా ఉంటాం :'కొరముట్ల'

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

మండల పరిధిలోని మాధవరంపోడు దళితవాడకు చెందిన ఏడుక వెంకటేష్ గత మూడు సవంత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చెన్నై విజయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించి కొంత ఆర్థికసాయాన్ని అందచేసి కుటుంబసభ్యులకు ధైర్యాన్ని చెప్పారు. ఈ సందర్భంగా బాధితుడి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం ద్వారా జీవనోపాధి కోల్పోవడంతో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులో ఉందని తెలుసుకొని ఎమ్మెల్యే లక్ష రూపాయల ఆర్థికసాయాన్ని అందించి ఆదుకున్నారని అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న తమ కుటుంబాన్ని ఆదుకున్న కొరముట్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ఎంపిపి ధ్వజారెడ్డి, ఎంపిటిసి మహేష్, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, సిద్దయ్య, శంకరయ్య, నారాయణ,రౌఫ్, రాజేంద్ర పాల్గొన్నారు.



గ్రంథాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న అమీరుద్దీన్

గ్రంథాలయంలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-రామాపురం

మండల కేంద్రమైన రామాపురంలోని శాఖ గ్రంథాలయాన్ని బుధవారం వైఎస్ఆర్ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని వివిధ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయానికి వచ్చే పాఠకుల సంఖ్య పెంచడానికి కృషి చేయాలని, సభ్యత్వ రుసుం పెంచాలని సూచించారు. స్థానికంగా ఉన్న వారందరూ గ్రంథాలయాలకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.



నిస్సార్ అహ్మద్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న సుబ్రమణ్యం

వైసిపి విజయానికి కలసి పనిచేద్దాం

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి విజయానికి కలసి పని చేద్దామని రాచవేటివారిపల్లి సర్పంచ్ సుబ్రమణ్యం(మధు)కు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నిషార్‌అహ్మద్ తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మదనపల్లి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్తగా తనను నియమించారని అన్నారు. పార్టీని బలోపేతం చేసి, వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కలసికట్టుగా కృషి చేస్తామని తెలిపారు.

విద్యార్థులకు నాణ్యతతో భోజనం పెట్టాలి

ఎర్రగుంట్ల : నాణ్యతతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టాలని ట్రైనీ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఎంఇఒలకు సూచించారు. పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. మధ్యాహ్నం భోజన పథకం అమలు, పాఠశాలలోని మౌలిక వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. మెనూ ప్రకారం రుచికరంగా భోజనం వండాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో ఎంఇఒలు శివప్రసాద్, వెంక టేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు రెడ్డి,చంద్ర ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

మసీదు ప్రారంభోత్సవంలో డిప్యూటీ సిఎం, ఎమ్మెల్యే

చాపాడు : మైదుకూరు పట్టణంలోని ఉదయగిరి కాలనీలో వక్ఫ్ బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగిరి ఆధ్వర్యంలో బుధవారం నూతన మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా డిప్యూటీ సిఎం ఎస్‌బి అంజాద్ బాషా, ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి విచ్చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నాగిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్, పలువురు ముస్లిం మత పెద్దలు, గురువులు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.

స్టార్ క్యాంపెయినర్‌లపై సిఎం మాట్లాడడం హాస్యాస్పదం

వేంపల్లె :స్టార్ క్యాంపెయిన్ల గురించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి విమర్శించారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ షర్మిలమ్మ, తులసిరెడ్డి, రఘువీరారెడ్డి రుద్రరాజు, శైలజానాథ్ వంటి వారు కాంగ్రెస్ స్టార్ క్యాంపెయిన్లు కాగా గోరంట్ల మాధవ్, కొడాలి నాని వంటి వారు వైసిపి స్టార్ క్యాంపేయిన్లు అని ఎద్దేవా చేశారు. మట్టి ముంత ఇచ్చి వెండి చెంబు దొంగలించినట్లుంది జగన్ పాలన అని ఆగ్రహించారు. జగన్ ప్రభుత్వంపై రైతులు రగిలి పోతున్నట్లు, కాంట్రాక్టర్లు కసితో ఉన్నట్లు చెప్పారు. రాబోవు ఎన్నికల్లో వైసిపి బాధితులు అందరూ కాంగ్రెస్ పార్టీ ప్రచార సారథులని పేర్కొన్నారు. బాలికల పట్ల వివక్ష కారణంగా వారి సంఖ్య తగ్గిపోతుందని అన్నారు.

బాలికల పరిరక్షణ అందరి బాధ్యత

-ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

ప్రజాశక్తి-రాయచోటి

బాలికల పరిరక్షణ అందరి బాధ్యతని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్‌అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బుధవారం రాయచోటి డైట్ స్కూల్ దగ్గన నుంచి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ నేతాజీ సర్కిల్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికా సంరక్షణతో పాటు సాధికారత కల్పించే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజ్యాంగ బద్ధంగా బాలికలకు కల్పించిన హక్కులను గౌరవించాలన్నారు. ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా అవకాశాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. భ్రూణహత్యల నిరోధాన్ని సామాజిక బాధ్యతగా తీసుకుని వ్యతిరేకించాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల పెంపకంలో బాలబా లికల మధ్య తేడాలు చూపవద్దని తెలిపారు. చిన్నతనం నుంచే బాలికలకు అవకాశాలు కల్పించినపుడే సమాజంలో మార్పు సాధ్యం అవుతుందని అన్నారు. ఆడపిల్లలకు ప్రభుత్వ పరంగా చాలా అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని వృద్ధి చెందాలన్నారు. ర్యాలీలో డిఎంహెచ్ఒ డాక్టర్ కె.కొండయ్య, ఐసిడిఎస్, వైద్య సిబ్బంది, డైట్ స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్‌హాల్లో జెసి పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలోబాల్య వివాహాలను అరి కట్టడంలో గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బాలికలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బాలికలకు ఏమైనా రక్షణ పరమైన సమస్యలు ఎదురైనప్పుడు 1098కు సమాచారం అందించాలని తెలిపారు.కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి డాక్టర్ రాజ్‌కమల్, ఐసిడిఎస్ సిడిపిఒలు పాల్గొన్నారు.**సాయి ఇంజనీరింగ్ కళాశాలలో..** శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయచోటి మోడల్‌స్కూల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్.రేఖ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేద యుగం నుంచి భారతదేశం లో స్త్రీలకు సముచిత స్థానం కల్పించారని, మధ్యయుగంలో స్త్రీలకు ఆదరణ లభించలేదని, ప్రస్తుత స్వతంత్ర భారతదేశంలో స్త్రీలకు సమాజంలో సమానత్వం, హక్కులు, విద్య, ఆరోగ్యం ఒంటి అంశాలపై అన్ని విధాల ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో అతిధిని కళాశాల విద్యార్థి నులు, మహిళా సిబ్బంది ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి:** మండల పరిధిలోని కస్తూరిబాగాంధీ బాలికా విద్యాలయంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రిన్సిపల్ ముని వెంకటమ్మ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ భానులక్ష్మీదేవి ఘనంగా నిర్వహించారు. బాల్య వివాహాల వలన కలుగు నష్టాలు గురించి, బాల్య వివాహ నిరోదక చట్టం, చదువు ప్రాము ఖ్యతను వివరించారు. ఆడపిల్లను



కలికిరి : ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

రక్షించండి,ఆడపిల్లను చదివిం చండని అన్నారు. లింగ వికక్షత గురించి, సమా జంలో ఆడపిల్లలు ఎదుర్కొం టున్న అసమా నతల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ భానులక్ష్మీదేవి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.**కలికిరి:** జాతీయ బాలిక దినోత్సవం బాలికోన్నత పాఠశాల కలికిరి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.బాలికలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆడపిల్లలు చదువు పట్ల ఆసక్తి పెంచుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని, సమతుల్యమైన ఆహారం తీసుకుని ఆరోగ్యకరంగా ఉండాలని సిడిపిఒ భారతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అరుంధతి, అంగన్వాడి వర్కర్లు అమ్మాజీ, ప్రసన్న కుమారి స్కూల్ ప్రధానోపాధ్యాయులు జయమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.**తంబళ్లపల్లె:** బాలికలు చదువుకున్నప్పుడే వారి జీవితాలు బాగుపడి కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని ఐసిడిఎస్ సిడిపిఒ నాగవేణి తెలిపారు. కస్తూర్బా పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు బాలికల హక్కులు చట్టాలపై వివరిం చారు. వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన బాలికలకు మోమెంటోలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ఎస్ఒ, ఉపాధ్యాయులు, సూపర్వైజర్‌లు పాల్గొన్నారు. **శ్రీ పీలేరు:** ఆరోగ్యకరమైన ఆలోచనలు బాలికల సొంతం చేసు కున్నప్పుడే మేలైన పురోభివృద్ధి సాధ్యపడు తుందని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. జాతీయ బాలికాని దినోత్స వం సందర్భంగా పీలేరులోని గిరిజన బాలికల పాఠశాలలో బాలికాది నోత్స వాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మాయి సంపూర్ణ ఆరోగ్యంతో జీవనం సాగించాలని, అప్పుడే మేలైన అవకా శాలు అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి ఎదగగలరని అన్నారు.బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పదవతరగతి విద్యార్థిని జ్యోత్స్నను సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి.అన్నపూర్ణ, హెచ్ఇ కొండయ్య, శ్రీనివాసులు, భార్గవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక : ఇఒపిఆర్‌డి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండలంలోని గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను రూపొంది ద్దామని ఇఒపిఆర్‌డి చలపతిరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాలను అభివృద్ధి చేయటానికి అవసరమైన పనులను గుర్తించి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచులు వారి గ్రామాలలో ప్రాధాన్యతా పరంగా అవసరమైన పనులను గుర్తించి మండల విస్తరణ అధికారికి అందించామని చెప్పారు. అవసరమైన నిధులను మంజూరు చేయాలని ఇఒపిఆర్‌డి దృష్టికి తెచ్చినట్లు తెలిపారు.సర్పంచ్‌లు చేపట్టవలసిన విధులను వివరించారు. గ్రామస్థాయిలోనే గ్రామ సచివాలయం, పంచాయతీ అధికారులు, సహాయ సహకారాలు అందించటానికి వాలంటీర్లు సర్పంచులకు అందుబాటులో ఉన్నారని, ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ప్రభుత్వం సర్పంచ్‌లకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. అనంతరం స్థానిక



ఇఒపిఆర్‌డిని చలపతిని సన్మానిస్తున్న సర్పంచ్‌లు

సర్పంచ్‌లుచలపతిరావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచులు సుబ్రమణ్యం, చంద్రాయుడు, మహాదేవ రెడ్డి, ఎన్.రెడ్డమ్మ నరేంద్ర రెడ్డి, ఆర్.వరలక్ష్మి శశిధర్ రెడ్డి, జి.శ్రీవాణి నవీన్, ఉషారాణి, పాపులమ్మ, కె.రెడ్డప్ప, వెంకటరత్న, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ ఆసరా పొదుపు సంఘాలకు బాసట :'గడికోట'



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి-రామాపురం

వైఎస్ఆర్ ఆసరా పొదుపు సంఘాలకు బాసటగా నిలుస్తోందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన రామాపురంలో జరిగిన మండల వైఎస్ఆర్ ఆసరా నాల్గవ విడత సదస్సు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన హామీలను నెరవేర్చారని అన్నారు. ఎన్నికల సమయానికున్న డ్వాక్రా రుణాలను నాలుగువిడతలుగా మాఫీ చేస్తామని చెప్పి నేటికి సంపూర్ణంగా ఆహామీని నెరవేర్చి మాట నిలబెట్టుకున్నారన్నారు.మండలంలో వైఎస్ఆర్ నాల్గవ విడత క్రింద 479 సంఘాలకు రూ.3.26 కోట్లు లబ్ది చేకూరిందన్నారు. జగన్ పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాల లబ్ది పొందడం జరుగుతొందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.2.50లక్షల కోట్ల నిధులను వివిధ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా ప్రభుత్వం అందించిందన్నారు. అమ్మఒడికి రూ.30 వేల కోట్లు, చేయూతకు రూ.25 వేల కోట్ల నిధులును ఇచ్చారని తెలిపారు. ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయని అవి చేస్తాం, ఇవి చేస్తామని గొప్పలు చెపుతున్న పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు జగన్ తరహాలో ఈ మాదిరిగా సంక్షేమ పథకాలను అమలు చేసివుండొచ్చు కదా అని ప్రశ్నించారు .దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో ఆరోగ్యశ్రీ ఉచిత విద్యుత్ 108,104 ,ఫీజు రీయంబర్స్ మెంట్ తదితర ఎన్నో పథకాలు ను పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. నాలుగన్నరేళ్ల కాలంలోనే సీఎం జగన్ సచివాలయ వ్యవస్థ, వాలంటరీ వ్యవస్థ, అమ్మఒడి, చేయూత, ఆసరా విద్యాదీవెన, వసతి దీవెన తదితర పథకాలును అమలు చేశారన్నారు. ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవకే తన జీవితం అంకితమని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి గడికోట జనార్దన్ రెడ్డి, జడ్పిటిసి మాసన వెంకట రమణ,మాజీ రెస్కో చైర్మన్ కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపువిశ్వనాథరెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి,ఆదినారాయణ రెడ్డి,వైస్ ఎంపిపిలు రవిశంకర్ రెడ్డి, బాబు,వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, సర్పంచులు నాగభూషణ రెడ్డి,వెంకట రెడ్డి, ఆంజనేయులు, శివయ్య, ఆయూబ్,వెంకట్రామి రెడ్డి,మునీర్ బాష, ఎంపిటిసి రేఖం నారాయణ, యువజన విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంవెంకట సుబ్బారెడ్డి,మాజీ సర్పంచ్ రాజారెడ్డి పాల్గొన్నారు.

వరద బాధిత గృహాలకు బోరు ఏర్పాటు

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని పులపుత్తూరు గ్రామానికి చెందిన అన్నమయ్య ప్రాజెక్టు వరద బాధితులకు పాటూరు గ్రామంలో ఒక్కొక్క కుటుంబానికి ఐదు సెంట్లు చొప్పున 47 కుటుంబాల వారికి ప్రభుత్వం స్థలం కేటాయించింది. ఇళ్ల నిర్మాణం కొరకు నీటి కొరత ఉండడంతో బోరును ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి దృష్టికి బాధితులు సమస్యను తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఆయన అధికారులతో మాట్లాడి బోరును ఏర్పాటు చేశారు. బుధవారం పాటూరు గ్రామానికి వెళ్లి ఇళ్ల నిర్మాణాలను, బోరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని, వారి అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత సిఎందేనని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని కోరారు. బోరును ఏర్పాటు చేయించినందుకు అక్కడి ప్రజలు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డు



బోరును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, సర్పంచ్‌లు అక్కిరెడ్డి మోహన్‌రెడ్డి, జంబు సూర్యనారాయణ, కో-ఆప్షన్ సభ్యులు కరీముల్లా ఖాన్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు 'ముష్టూరు' విద్యార్థులు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

ఆడుదాం ఆంధ్ర మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ పోటీల్లోని బాల, బాలికల జట్లను నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఎంపిడిఒ శేషగిరిరావు తెలిపారు. బుధవారం మదనపల్లి నియో జక వర్గస్థాయిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో వివిధ పోటీల్లో పాల్గొన్న జట్లు విజేతలుగా నిలిచాయని అన్నారు. బాలికల విభాగంలో నిమ్మనపల్లి మండలం, ముష్టూరు సచివాల య పరిధిలోని బాలికల ఖోఖో జట్టు విజేతగా నిలిచిం దన్నారు. బాలుర కబడ్డీ జట్టు ద్వితీయ స్థానంలో, కొండ య్యగారిపల్లి సచివాలయ పరిధిలోని బాలుర ఖోఖో జట్టు ద్వితీయ స్థానం సాధించారని అన్నారు. నియోజ కవర్గస్థాయిలో విజేతగా నిలిచిన జట్టుకు రూ.35వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్లకు



జిల్లాస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన ముష్టూరు బాలికల జట్టు

రూ.15వేలు నగదు బహుమతులను నిర్వాహకులు ప్రధానం చేసినట్లు తెలిపారు. విజేతలుగా నిలిచిన ముష్టూరు బాలికల ఖోఖోజట్టు త్వరలో జరగబోయే జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన జట్లను అభినందించారు.



జగనన్న ఆరోగ్య సురక్ష కార్డులను అందజేస్తున్న ఎంపిటిసి, సర్పంచ్

జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ వైద్యం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని కొర్లకుంట గ్రామ సచివాలయ పరిధిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రోహిణికుమార్‌రెడ్డి, ఉప సర్పంచ్ రూపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూపేష్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి వైఎస్ఆర్ బాటలో ప్రజారోగ్యానికి పెద్దపీట వేశారని అన్నారు. ప్రతి ఒక్క పేద వాడి ఆరోగ్యం బాగుపడాలని ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటిలో ప్రతి మనిషిని జల్లెడుపట్టి అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి జగనన్న సురక్ష ద్వారా వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ దేవేం దర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రఘురామరాజు, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది, గ్రామ ప్రజలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎస్ఐ రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపిపి శ్రీదేవి రవికుమార్

ఎస్ఐని కలిసిన ఎంపిపి

ప్రజాశక్తి-కలకడ

మండల కేంద్రమైన కలకడ ఎస్ఐ రామకృష్ణారెడ్డిని ఎంపిపి శ్రీదేవిరవికుమార్ మర్యాదపూర్వకంగా కలిసినట్టు తెలిపారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జూదం, పేకాట, నాటుసారా వంటి వాటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్ఐ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కమలాకర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, వైసిపి నాయకులు రవికుమార్, ఉదయ్ భాస్కర్, బాబురెడ్డి, నరసింహారెడ్డి , వైస్ సర్పంచ్ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబు సభకు తరలి రండి

ప్రజాశక్తి-ములకలచెరువు

పీలేరులో ఈనెల 27న జరిగే చంద్రబాబు రా కదలిరా బహిరంగ సభకు తంబళ్లపల్లె నియోజకవర్గం నుంచి టిడిపి నాయకులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకుడు దాసిరిపల్లి జయచంద్రారెడ్డి కోరారు.తంబళ్లపల్లి మండలంలోని గుండ్లపల్లి, వేమారెడ్డిగారిపల్లిలో పర్యటించారు. సీనియర్ నాయకులు, కార్య కర్తలను కలిశారు. తంబళ్లపల్లెలో టిడిపి గెలుపునకు కలసి కట్టుగా పనిచేద్దామని కోరారు. గుండ్లపల్లి గ్రామంలో గ్రామస్తులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వేమారెడ్డి గారిపల్లి, గుండ్లపల్లి గ్రామస్తులు టిడిపి కార్యకర్తలు ప్రజలతో మమేకమై చంద్రబాబు బహిరంగ సభను విజయవంతం కోరారు.ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామ సమస్యలను జయ చంద్రారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. కొద్ది రోజులలో టిడిపి అధికారంలోకి వస్తుందని చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని ప్రజలకు భరోసా కల్పించారు. సమావేశంలో బత్తిని జనార్దన్ రెడ్డి, మార్కిరి ఆంజనేయరెడ్డి, మంత్రి గిరిధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, మాధవరెడ్డి టిడిపి బూత్ కన్వీనర్ శివారెడ్డి ,హైకోర్టు అడ్వకేట్ చంద్రశేఖర్ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.


అస్మిత ఖేల్ పోటీలకు ట్రిపుల్‌ఐటి విద్యార్థులు

వేంపల్లె :మండలంలోని ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటి విద్యార్థులు అస్మిత ఖేల్ ఇండియా సౌత్ జోన్ యోగాసనం చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు డైరెక్టర్ కుమారస్వామి గుప్తా తెలిపారు. అస్మిత ఖేల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను బుధవారం డైరెక్టర్, ఫిజికల్ డైరెక్టర్లు అభినందించారు. విద్యార్థులు యోగాసనానికి చెందిన చాంపియన్ షిప్‌కు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ షంషాద్ బేగం, ఖాన్‌బాషా, సాంస్కృతిక డ్యాన్స్ మాస్టర్ ఖాన్‌బాషా పాల్గొన్నారు.

వాలీబాల్ విజేతగా కురబలకోట జట్టు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో బుధవారం ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గస్థాయి వాలీబాల్ పోటీలు జరిగాయి. తంబళ్లపల్లె, పెద్దమండ్యం, కురబలకోట, బి.కొత్తకోట, మొలకల చెరువు ,పెద్ద తిప్ప సముద్రం మండలాల నుండి ఆరు టీమ్‌లు వాలీబాల్ పోటీలలో పాల్గొన్నాయి. కురబలకోట టీమ్ ప్రతిభ చాటి విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సురేంద్రనాథ్, ఎంఇఒ త్యాగరాజు, ఎఒ ఆనంద్‌కుమార్, పిఇటిలు పాల్గొన్నారు.



విజేతగా నిలిచిన కురబలకోట వాలీబాల్ జట్టు

క్రైం కార్నర్

చెరువులో దూకి వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి-మదనపల్లె

కుటుంబ కలహాలతో చెరువులో దూకి వివాహిత ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన కురబలకోట మండలంలో బుధవారం వెలుగు చూసింది. ముదివేడు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఒ మల్లికార్జునరెడ్డి కథనం మేరకు.. మదనపల్లి మండలం, మేకలవారిపల్లికి చెందిన మేకల ప్రసాద్ భార్య మేకల సుజాత(38) విశ్వం కళాశాలలో పనిచేస్తోందన్నారు. ఈ నెల 19న కళాశాలకు వచ్చిన ఆమె సాయంత్రం ఇంటికి రాక పోవడంతో కుటుంబికులు చుట్టుపక్కల విచారించి 21న ముదివేడు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. ఎస్‌హెచ్ఒ మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బుధవారం అంగళ్ళు అక్కమ్మ చెరువులో సుజాత మృతదేహం లభ్యమైందని చెప్పారు. స్థానికుల సాయంతో మృతదేహాన్ని వెలికి తీసి, పంచనామా అనంతరం పోస్టుమార్టం కోసం మదనపల్లి జిల్లా ఆస్పత్రిలోని మార్చురీకి తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలుశిక్ష

ప్రజాశక్తి-నందలూరు

మద్యం సేవించి మోటారు సైకిల్,ఆటో నడిపిన ఇద్దరికి నందలూరు జూనియర్ సివిల్ జడ్జి కె.లత జైలుశిక్ష విధించారు. కర్నూలు జిల్లా, పత్తికొండకు చెందిన ద్విచక్ర వాహనదారుడు ఆవుల పులికొండ, కోడూరు చెందిన ఆటో డ్రైవర్ కోడూరు రాంబాబులను డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు పట్టుబడగా స్థానిక పోలీసులు కోర్టు నందు హాజరు పరిచారు. న్యాయమూర్తి ద్విచక్ర వాహనదారుడికి నాలుగురోజులు, ఆటో డ్రైవర్‌కు ఏడు రోజులు శిక్ష విధించారు. నిందితులను రిమాండ్ నిమిత్తం రాజంపేట సబ్ జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.